www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024

Guntur | Vijayawada Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

| గుంటూరు సిటీ



పెమ్మసానికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వడంతో గుంటూరులో టీడీపీ శ్రేణుల ర్యాలీ

పెమ్మసాని.. అనే నేను



కేంద్ర మంత్రివర్గంలో చంద్రశేఖర్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము
- కలిసొచ్చిన అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం
- ఏపీ రాజకీయాల్లో తొలి అడుగే సంచలనం

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.. ఓ సంచలనం. ఓ ప్రభంజనం. తొలి అడుగు పేరుతో రాజకీయ రంగ ప్రవేశం చేసి సంచలనం సృష్టించారు. నామినేషన్‌తోనే హోరెత్తించారు. ఆస్తుల ప్రకటనతో జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించారు. గుంటూరు లోక్‌సభ చరిత్రలో 3.44 లక్షల భారీ ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. తొలి అడుగే కేంద్ర మంత్రిగా గుంటూరు వాణిని లోక్ సభలో వినిపించే అవకాశం దక్కించుకున్నారు. పెమ్మసాని అనే నేను.. పేరుతో ఎన్నికలకు ముందు గుంటూరు లోక్‌సభ పరిధిలో పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నట్లుగానే ఆదివారం ప్రధాన మంత్రి మోదీతో కలిసి రాష్ట్రపతి భవన్‌లో కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికా నుంచి నేరుగా గుంటూరు జిల్లాకు వచ్చిన పెమ్మసాని కూటమి అభ్యర్థిగా టీడీపీ తరఫున ఎంపీ టిక్కెట్ దక్కించుకుని ప్రజల్లోకి వెళ్లారు. అఖండ మెజార్టీ సాధించారు. పైగా అంతర్జాతీయంగా వైద్య రంగంలో ఆయనకున్న పేరు ప్రతిష్ఠలు మోదీ మంత్రివర్గంలో స్థానం సంపాదించేలా చేశాయి.

బుర్రిపాలెం నుంచి అమెరికాకు..

గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన పెమ్మసాని సాంబశివరావు, సువర్చల కుమారుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్. తండ్రి సాంబశివరావు వ్యాపార రీత్యా నరసరావుపేటలో స్థిరపడ్డారు. చంద్రశేఖర్ పదో తరగతి వరకు నరసరావుపేట మున్సిపల్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ గుంటూరులో అభ్యసించారు. ఎంసెట్‌లో 60 వేల మంది విద్యార్థులతో పోటీపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. పీజీ చదివేందుకు అమెరికా వెళ్లిన ఆయన అక్కడి యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్(యూఎస్ఎంఎల్ఈ) పూర్తి చేయడంలో వసతి, శిక్షణకు అధిక వ్యయభారం వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కేవలం శిక్షణ ఖర్చు లెక్కిస్తే 2001లో నాటి అమెరికా లెక్కల ప్రకారమే 5 వేల డాలర్లు. గ్రామీణ ప్రాంతాల నుంచి అమెరికాకు కోటి ఆశలతో వచ్చి ఎన్నో వ్యయప్రయాసలకు లోనయ్యే పేద విద్యార్థులు ఎవరూ భవిష్యత్తులో తనలా ఇబ్బందులు పడకూడదని పెమ్మసాని భావించారు. తాను శిక్షణ కోసం రూపొందించుకున్న మెటీరియల్‌ను ముద్రించి అందరికీ ఉపయోగపడేలా చేశారు. తన సతీమణి డాక్టర్ శ్రీరత్న, సోదరులు రవిశంకర్, కోనేరు



కేంద్ర మంత్రిగా ప్రమాణం చేస్తున్న పెమ్మసాని

శ్రీకాంత్‌ల సహకారంతో మెటీరియల్‌ను పుస్తకరూపంలో కంప్యూటరీకరించి అంతర్జాలంలో పెట్టారు. వైద్య విద్యారంగం నుంచి దానికి స్పందన లభించింది. పెమ్మసాని తన పీజీ జనరల్ గైసింగర్ వైద్య కేంద్రం నుంచి పూర్తి చేయడమే కాకుండా అక్కడ కూడా అత్యధిక మార్కులు సాధించి అమెరికాలో సైతం తన ప్రతిభను చాటుకున్నారు. పీజీ శిక్షణ సమయంలో సైతం అమెరికాలో జరిగిన వైద్య విద్య విజ్ఞాన పోటీల్లో వరుసగా రెండుసార్లు అవార్డులు అందుకున్నారు. తదనంతరం జాన్స్ హోప్కిన్స్ యూనివర్సిటీలోని సైనైయి హాస్పిటల్‌లో ఐదేళ్లు వైద్య విద్యా బోధకుడిగా, ఫిజీషియన్‌గా సేవలందించారు. అమెరికాలో లైసెన్సింగ్ ఎగ్జామ్స్‌కు హాజరయ్యే విద్యార్థుల కోసం యూ వరల్డ్ పేరుతో ఆన్‌లైన్ శిక్షణ సంస్థని స్థాపించారు. దీంతో అనతికాలంలోనే ఆయన అమెరికాలో మంచి ఖ్యాతి గడించారు.

అమెరికన్ పౌరసత్వం కాదని..

అమెరికాలో సుదీర్ఘకాలం ఉన్నా అక్కడి ప్రభుత్వం పౌరసత్వం ఇస్తామన్నా తీసుకోలేదు. ఎప్పటికైనా పుట్టిన గడ్డకు సేవ చేయాలన్న సంకల్పం ఆయనలో ఉంది. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న డాక్టర్ పెమ్మసాని అమెరికా నుంచే టీడీపీ సంక్షేమ కార్యక్రమాలకు బాసటగా నిలిచారు. ఈ క్రమంలో 2010 నుంచి టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం తరఫున పని చేశారు. పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పాదయాత్ర సమయంలో చంద్రబాబునాయుడు స్వయంగా చూశారు. డాక్టర్ పెమ్మసానిని రాజకీయాల్లోకి వచ్చి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని చంద్రబాబు ఆహ్వానించారు. చంద్రబాబు కోరిక మేరకు 2014లో నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీకి సిద్ధమవగా చివరి దశలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పెమ్మసానికి అవకాశం దక్కలేదు. ఈ దఫా ఎన్నికల్లో గల్లా జయదేవ్ తాత్కాలికంగా రాజకీయాలకు విరామం తీసుకోవడంతో పెమ్మసానికి అవకాశం దక్కింది. ఇప్పటికే నిర్వహించినసేవా కార్యక్రమాలు పెమ్మసానికి ప్లస్ పాయింట్ అయ్యాయి. తొలిసారి లోక్‌సభకు ఎన్నికైనా కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం పెమ్మసానిని వరించింది.

28 ఏళ్ల తర్వాత ...

గత కొన్ని పర్యాయాలుగా కేంద్ర మంత్రివర్గంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు స్థానం లేకుండా పోయింది. టీడీపీ తరఫున 1996లో డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. యూపీయే-1లో బాపట్ల నుంచి ఎన్నికైన దగ్గుబాటి పురందేశ్వరి, యూపీయే-2లో పనబాక లక్ష్మి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. 2014 నుంచి 19 వరకు పదేళ్లలో జిల్లా నుంచి ఎన్నికైన ఎంపీలలో ఏ ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కలేదు. మళ్లీ ఇప్పుడు గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రూపంలో కేబినెట్ బెర్త్ లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. పెండింగ్‌లో ఉన్న ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు, మంగళగిరి ఎయిమ్స్‌లో పెండింగ్ పనులకు కేంద్రం సహకారం కావాలి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హోదాలో డాక్టర్ పెమ్మసాని రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి గుంటూరు జిల్లా రూపురేఖలే మారుస్తారన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లకు

ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులకు బాధ్యతలు

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలువురు అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆయా అధికారులను తక్షణమే రిలీవ్ చేయాల్సిందిగా కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదివారం ఆదేశాలు అందాయి. పల్నాడు జిల్లా నుంచి గురజాల ఆర్‌డీవో గాజులపల్లి వెంకట రమాకాంత్ రెడ్డి, నరసరావుపేట, సత్తెనపల్లి ఆర్డీవోలు సరోజిని, మురళీకృష్ణ, కేఆర్ఆర్‌సీ పల్నాడు ఎస్‌డీసీ కుముదినిసింగ్, పులిచింతల ఎస్‌డీసీ శ్రీరాములు, డిప్యూటీ కలెక్టర్ కందుల శ్రీరాములును నియమించారు. గుంటూరు ఆర్‌డీవో శ్రీకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ గంగరాజు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ గడ్డిపాటి అనీల్‌కుమార్, సీసీఎల్‌ఏ సీఎంఆర్‌వో పీడీ పనబాక రచన, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శిరీష, అదనపు పీఎస్ నాగార్జునరెడ్డి, మెప్మా పీడీ కావేటి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఏపీసీ విజయలక్ష్మి, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జేఎస్ఆర్ శివరావు, సీసీఎల్‌ఏ అసిస్టెంట్ సెక్రెటరి వెంకటరత్న సాయిబాబాలను నియమించారు.



డల్లాస్ నగరంలో నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో పాల్గొన్న గుంటూరు జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐలు

రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరనిలోటు

● కాకతీయసేవాసమితి, డల్లాస్ అమెరికా

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి కీర్తిని విరజిమ్మిన ఆదర్శ మూర్తి రామోజీరావు అని కాకతీయ సేవాసమితి డల్లాస్ అమెరికా నిర్వాహకులు కొనియాడారు. రామోజీగ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ సభను డల్లాస్ నగరంలోని ఫ్రిస్కోలో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ రామోజీరావు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పట్టుదలతో అనేక సంస్థలను స్థాపించి ఎందరికో ఉపాధికల్పించి సమాజసేవ చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి మరణం తెలుగు ప్రజలకు తీర్చలేని లోటన్నారు. ఆయన మృతిపై వారి కుటుంబ సభ్యులకు, రామోజీ గ్రూపు సంస్థలలో పనిచేసేవారికి ఎన్నారైలు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో జైఅమరావతి అంటూ నినాదాలు చేస్తున్న న్యాయవాది రవీంద్ర, రాజధాని మహిళలు, న్యాయవాదులు

రాజధాని అమరావతి రైతుల సేవలు
చరితార్థమైనవి

● సీనియర్ న్యాయవాది చిగురుపాటి రవీంద్ర

తుళ్లూరు, జూన్ 9: అమరావతి రాజధాని రైతుల సేవలు చరితార్థమైనవని సీనియర్ న్యాయవాది చిగురుపాటి రవీంద్ర అన్నారు. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఉద్దండ్రాయుపాలెం గ్రామానికి రవీంద్రబాబు, గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదు లు, మహిళా రైతులు, రమణా కళాకారుల బృందం సందర్శించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఆదివారం ఆయన అమరావతి శంకుస్థాపన చేసిన ప్రదేశానికి రావటం కారణం ఒకటేనన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం సాయం కోరుతున్నామన్నారు. భూములిచ్చిన రైతుల త్యాగాలు, వారి శాంతియుత పోరాటం, కూట మి గెలవటానికి ఒక కారణమని రవీంద్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించామని, చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం రాజధాని అభివృద్ధి పనులు మరింత వేగం గా జరుగుతాయని సీఎస్ నీరబ్‌కుమార్ చెప్పారని రవీంద్ర తెలిపారు.

రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్

● వందకు పైగా జేసీబీలతో శరవేగంగా పనులు

తుళ్లూరు, జూన్ 9: రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే వందకు పైగా జేసీబీ యంత్రాలు కంప, పిచ్చి చెట్లను తొలగించే పనులలో దుమ్మురేపుతున్నాయి. రాత్రిళ్లు కూడా యంత్రాలు పనులు చేస్తున్నాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం 217 చదరపు కిలోమీటర్ల రాజధాని అమరావతిలో 32 పెద్ద రోడ్లను నిర్మాణం చేయటానికి టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. అవి వివిధ దశలలోకి వచ్చాయి. ఈలోపు వైసీపీ ప్రభుత్వం వచ్చి ఆ పనులు ఆగిపోయాయి. ఆయా రోడ్డు వెంట ముళ్లపొదళ్లను యంత్రాలు తొలగిస్తున్నాయి. ప్రధాన రోడ్ల నిర్మాణం పూర్తి చేసి రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు చేయటానికి సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. ఆదివారం రాజధానిలో భవన నిర్మాణాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ పరిశీలించారు. జంగిల్ క్లియరెన్స్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు రాజధానిలో వెలుగులు జిమ్మాలని ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం ఆర్-5జోన్‌ను క్రియేట్ చేసి మాస్టర్‌ప్లాన్‌ను విచ్ఛినం చేయటానికి ప్రయత్నించింది. దానిని రైతులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి అడ్డుకున్నారు. దీనిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు. సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్, ఇంజనీరింగ్ అధికారులు సీఎస్‌తో పాటు ఉన్నారు.



రాజధాని రైతులతో మాట్లాడుతున్న సీఎస్ నీరబ్‌కుమార్





రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరన్స్ పనులు సాగుతున్న దృశ్యం

పెమ్మసానికి కేంద్రమంత్రి పదవి.. తమ్ముళ్ల సంబరాలు

గుంటూరు, జూన్ 9(ఆంధ్రజ్యోతి): గుంటూరు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర సహాయ మంత్రిగా నియమితులైన సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. గుంటూ రు విద్యానగర్ టీడీపీ కార్యాలయం నుంచి కొరిటెపాడు ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలా భిషేకం చేసి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లా డుతూ గుంటూరు పార్లమెంటు నుంచి ఎన్నికైన పెమ్మసానికి మంత్రి పదవి లభించటం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. వేల కోట్ల సంపాదనను వదిలేసి జన్మభూమిపై మమకారంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులతో పాటు, అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి విడదల రజినితోపాటు ఉమ్మడి జిల్లాలోని వైసీపీ శాసనసభ్యులంతా అధికారాన్ని అడ్డుపెట్టుకొని భారీ అవినీతికి పాల్పడ్డారని, వాటన్నింటిపై విచారణ జరిపి వారి అవినీతి ని ప్రజలముందు పెట్టాలని కోరారు. ముఖ్యంగా అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పీజీఎఫ్ కిలారి రోశయ్య, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మానాయుడు, కాసు మహేష్ రెడ్డి, అన్నాబత్తుని శివకుమార్ తదితరులు భారీ అవినీతికి పాల్పడటంతో పాటు టీడీపీ కార్యకర్తలను తీవ్రంగా వేధించి, తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో వేయించారని వారిపై విచారణ జరపాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక చోట్ల వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమించిన స్థలాలు, పొలాలు బాధితులు తిరిగి సొంతం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో కూడా బాధితులకు న్యాయం జరిగే విధంగా నూతన మంత్రులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, లంకా ఉదయ్, కిరణ్ రెడ్డి, షేక్ ఖాసీం, పఠాన్ అస్మతుల్లా, గుడిపాటి రమేష్, నున్నా సురేష్, యలవర్తి శ్రీనివాస్, మర్రిపూడి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కనపర్తి శ్రీనివాసరావు తదితరులు



విజేతగా నిలిచిన సెంట్రల్ జోన్ కృష్ణా జిల్లా మహిళల జట్టు

ఏసీఏ సెంట్రల్ జోన్ విజేత కృష్ణా జిల్లా

మంగళగిరి సిటీ, జూన్ 9: ఏసీఏ అండర్-19 మహిళల అంతర్ జిల్లాల ట్రోఫీ విజేతగా కృష్ణా జిల్లా జట్టు నిలిచింది. గుంటూరు జిల్లా పేరేచర్లలో ఆదివారం గుంటూరు, కృష్ణాజిల్లాల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణాజట్టు టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జిల్లా జట్టు 38.1 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌటయింది. హాసిని 31, సాయిదీప్తి 22 పరుగులు చేయగా, కృష్ణా బౌలర్ జాస్రా మెహెక్ 28 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జిల్లా జట్టు 25 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 119 పరుగులు సాధించి ఘనవిజయం నమోదు చేసింది. గౌతమి 50, మెహెక్ 47, లహరి 38 పరుగులు సాధించారు. 6 పాయింట్లతో కృష్ణా విజేతగా నిలవగా, 4 పాయింట్లతో గుంటూరు ద్వితీయ స్థానంలో నిలిచింది.

కారు, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ

● ఇద్దరు యువకులు మృతి

మాచర్ల రూరల్, జూన్ 9: కారు, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొని ఇరువురు యువకులు మృతిచెందిన ఘటన శనివారం అర్ధరాత్రి మాచర్ల మండలం భైరవునిపాడు సమీపంలో చోటుచేసుకుంది. మాచర్ల పట్టణానికి చెందిన పల్లపోలు లోకేష్‌రెడ్డి (20), కూరపాటి హర్షవర్ధన్ (18) ద్విచక్ర వాహనంపై సాగర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలోని భైరవునిపాడు సమీపంలోకి రాగానే ఎదురుగా మాచర్ల వైపు నుంచి వస్తున్న కారు పరస్పర ఢీకొన్నాయి. తీవ్ర గాయాలపాలైన లోకేష్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, హర్షవర్ధన్‌ను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ హర్షవర్ధన్ కూడా మృతిచెందారు. కాగా మృతులు లోకేష్‌రెడ్డి బీటెక్ చదువుతుండగా, హర్షవర్ధన్ ఇంటర్మీడియట్ ఫస్టియర్ పూర్తిచేశాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లోకేష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)



హర్షవర్ధన్ (ఫైల్‌ఫోటో)

సందేశాత్మకంగా నాటిక పోటీలు

పొన్నూరుటౌన్, జూన్9: పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో 2వ రోజు నాటికల పోటీలు సదేశాత్మకంగా సాగాయి. కంచర్ల సూర్య ప్రకాశ్ రచనలో కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో హైదరాబాద్ కళాంజలి వారి రైతే రాజు నాటికను ప్రదర్శించారు. రెండ నాటికగా చిలకలూరిపేట డి అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాడనున్నాడో, ఎక్కడున్నాడో నాటికను ప్రదర్శించారు. మూడో నాటికగా శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి కౌశల్య, సుప్రజ, రామ అనే నాటికను ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన రేటూరి తరణి, చెల్లాదేవాంషి నాయుడు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ఆకట్టుకుంది. ఆహ్వాన నాటక పోటీలను తిలకించేందుకు పొన్నూరు, పరిసర ప్రాంతాలకు చెందిన నాటక రంగప్రియులు నాటిక పోటీలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



నాటిక పోటీలోని ఒక సన్నివేశం

కానిస్టేబుల్‌పై దాడి..

● ఇద్దరు యువకులు అరెస్టు

చిలకలూరిపేట, జూన్ 9: చిలకలూరిపేట అర్బన్ పరిధిలో సీఆర్ కాలనీకి సమీపంలో రెండు రోజుల కిందట పోలీసు కానిస్టేబుల్‌పై దాడి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్బన్ పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం నాదెండ్ల పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కోట వెంకట నాగ మహేంద్ర విధులు ముగించుకొని తన ఇంటికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. ఆ సమయంలో ముగ్గురు యువకులు మద్యం తాగి బైక్‌పై కానిస్టేబుల్‌కు ఎదురు వచ్చారు. కానిస్టేబుల్‌ను చూసి భయపడిన ఆ యువకులు బైక్‌పై నుంచి కిందపడ్డారు. కానిస్టేబుల్ సమీపంలోకి వచ్చాక నీవలనే మేం కిందపడ్డాం అని కానిస్టేబుల్‌తో పేచీకి దిగారు. అనంతరం వారు అతడిని రాళ్లతో కొట్టారు. గాయపడిన కానిస్టేబుల్‌ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఈ కేసులో దాడి చేసిన మార్టూరు మండలం ఇసుక దర్శికి చెందిన ఇద్దరు సోదరులు మొలతోటి రాము, మొలతోటి లక్ష్మణ్‌లను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అర్బన్ ఎస్ఐ జీ పుల్లారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెలుగుచూస్తున్న ఎంఈవో బాగోతాలు

● సేఫ్ షాప్ పేరుతో మల్టీలెవల్ మార్కెటింగ్

● ఉపాధ్యాయులను బలవంతంగా మార్కెటింగ్ రొంపిలోకి ..

పొన్నూరుటౌన్, జూన్9: ప్రభుత్వం ఉద్యోగంలో ఉండి వైసీపీకి అంటకాగుతూ సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టిన విద్యాశాఖ అధికారి ఉదంతం పొన్నూరు ప్రాంతంలో సంచలనంగా మారింది. ఎంఈవో శోభచంద్ ప్రైవేటు వ్యాపారం నిర్వహించడాని ఉపాధ్యాయ సంఘాలు తాజాగా వెలుగులోకి తీసుకువచ్చాయి. సేఫ్ షాప్ అనే మల్టీలెవల్ మార్కెటింగ్ కంపెనీలో చేరటమే కాకుండా ఆ సంస్థ వ్యాపార కార్యకలాపాల్లో చేరాలని తన పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బలవంతపెట్టి ఒత్తిడిపెట్టి చేర్చినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యాపారంలో చేబ్రోలుకు చెందిన ఓ ఉపాధ్యాయుడు, వడ్డిముక్కల గ్రామంలో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడిని వినియోగించుకుని ఉపాధ్యాయులపై వత్తిడి చేయటమే కాకుండా వారిని ఈ వ్యాపారంలోకి భాగస్వాములుగా చేర్చుకున్నారు. ఈ వ్యాపారంలో ముందంజలో ఉన్న ఎంఈవోకు సదరు సేఫ్ షాప్ వ్యాపార సంస్థ విదేశీ ప్రయాణ సౌకర్యాలను ఉచితంగా కల్పించినట్లు సమాచారం. ఈ సంస్థ ద్వారా ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ యానం చేసినందుకే విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదుల అందాయి. ఈ ఫిర్యాదులు ఆధారంగా ఆర్‌జేడి షోకాజ్ నోటీలు జారీ చేశారు. తనకు ఉన్న పలుకు బడిని ఉపయోగించి విధ్యాశాఖ ఉన్నతాధికారులపై వత్తిడి తేవటంతో కేవలం ఇంక్రిమెట్లు కట్ చేసి చర్యలు ఉపక్రమించకుండా విధ్యాశాఖ అధికారులు మిన్నకుండి పొయ్యారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

టీడీపీ నేత ఇంటిపై దాడికి యత్నం

తుళ్ళూరు, జూన్ 9: దళిత టీడీపీ నేత పులి చిన్నా ఇంటిపైకి శనివారం రాత్రి పది గంటల సమయంలో వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించారు. ఈ మేరకు ఆదివారం చిన్నా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులతో తనకు ప్రాణహాని ఉందని, గతంలో కూడా దాడి చేశారని చిన్నా ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి మీదకు వచ్చినా పోలీసులు ఉండి కూడా వారించలేకపోయారు. నందిగం సురేష్ కుటుంబ సభ్యులు, అనుచరులు అడ్డగోలుగా ఉద్దండ్రాయునిపాలెంలో వ్యవహరిస్తున్నారని చిన్నా తెలిపారు. తుళ్ళూరు సీఐ సుభానికి ఫిర్యాదును అందజేశానన్నారు. ఇంటి మీదకు వచ్చిన దృశ్యాలు వీడియోలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని పోలీసులకు అందజేశానని చెప్పారు.

ప్రబలిన డయేరియా.. ఒకరు మృతి

● చికిత్స పొందుతున్న మరో ముగ్గురు..

రెంటచింతల, జూన్ 9: రెంటటచింతల వడ్డెర బావి సమీపంలో డయేరియా ప్రబలింది. ఒకే బజారులో వాంతులు, విరేచనాలుతో బాధపడుతుండగా అందులో ఓ వ్యక్తి ఆదివారం వేకువ జామున మృతి చెందాడు. మరో ముగ్గురు మాచర్ల ,పిడుగురాళ్లలోని ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సేకరించిన వివరాలిలా వున్నాయి.. కాలనీకి చెందిన పేరూరి చిన చంద్రయ్య(72) శనివారం మధ్యాహ్నం నుంచి వాంతులు విరేచనాలతో బాధపడు నీరసించి ఆదివారం వేకువ జామున ప్రాణాలిడిచారు. అతని ఇంటికి ఎదురుగా వున్న యామర్తి తిరుపతమ్మ ఆమె కూతురు హవేలీ కూడా డయేరియా బారిన పడ్డారు. వెంటనే పిడుగురాళ్లకు తరలించి ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు. ఆత్మకూరి లక్ష్మయ్య కూడా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే శనివారం రాత్రి మాచర్లకు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు. పంచాయతీ ఓవర్ హెడ్ ట్యాంక్‌లో పాకుడు పట్టి ఉందని పలువురు చెబుతున్నారు. తక్షణమే స్పందించి మెడికల్ క్యాంప్ నిర్వహించి డయేరియా వ్యాపించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



చినచంద్రయ్య (ఫైల్)

టీడీపీ, వైపీసీ శ్రేణుల మధ్య ఘర్షణ

● ఇరు వర్గాల వారిపై కేసులు

రాజుపాలెం,జూన్9:మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పులిబండ్ల సాంబశివరావు స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూర్చొని ఈనెల 12వ తేదీన జరగనున్న నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లపై పార్టీవారితో చర్చిస్తున్నారు. అదే సమయంలో దంతాల వెంకటేష్, పులిబండ్ల అవినాష్‌లు కార్యాలయం వద్దకు వచ్చి గొడవపడగా అవినాష్ తరుపున బంధువులు కార్యాలయం వద్దకు వచ్చి వెంకటేష్‌పై దాడికి దిగారు. మాకార్యాలయం ముందు గొడవెందుకు చేస్తున్నారని పులిబండ్ల సాంబశివరావు ప్రశ్నించటంతో ఆయనపై కూడా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న సాంబశివరావు బంధువులు, అనుచరులు అవినాష్ బంధువులపై దాడి చేశారు. ఇరు పార్టీల వారు ఇచ్చిన ఫిర్యాదుపై మేరకు స్థానిక ఎస్ఐ షామీర్ బాషా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్లంకొండలో టీడీపీ నేతకు తీవ్ర గాయాలు

బెల్లంకొండ: బెల్లంకొండ మండలం మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. టీడీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపొందిన సందర్భంగా గ్రామంలో సంబరాలు జరుపుకుంటున్నారు. అది ఓర్చుకోలేని వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలను పదజాలంతో దూషించటంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో మన్నె సుల్తాన్‌పాలెం గ్రామానికి చెందిన వైసీపీనేత శ్రీనివాసరెడ్డి తలకు, చేతులకు, కాళ్ళకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెల్లాచెదురుచేశారు. గ్రామంలో 144వ సెక్షన్ అమల్లో ఉంది. క్షతగాత్రుడిని 108లో సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వేల్పూరు(శావల్యాపురం), : మండలంలోని వేల్పూరు గ్రామంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన టీడీపీ వర్గీయులు కొందరు గంటవారిపాలెం వైజంక్షన్ వద్ద నుంచి గ్రామంలోకి వస్తుండగా అదే సమయంలో వైసీపీకి చెందిన ఎస్సీకాలనీవాసులు ఊరి బయటకు వెళుతున్నారు. ఆ క్రమంలో ఇరువర్గాలవారు ఒకరినొకరు రెట్టించుకోవడంతో ఘర్షణ ప్రారంభమైంది. విషయం తెలుసుకొన్న ఇరువర్గాలవారు ఘటనా స్థలానికి చేరుకొని కొట్లాటకు దిగడంతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ వర్గానికి చెందిన నలుగురికి, వైసీపీ వర్గానికి చెందిన నలుగురికి గాయాలవ్వడంతో వెంటనే వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ సురేష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని వారించి అక్కడి నుండి ఇళ్ళకు పంపించి శాంతి భద్రతలను అదుపులోకి తెచ్చారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.



గుంటూరులోని ఆలయంలో పూజలు చేస్తున్న రామాంజనేయులు దంపతులు

మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే బూర్ల దంపతులు

పెదనందిపాడు, జూన్ 9: సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జయమ్మ దంపతులు నాగులపాడు సుబ్రహ్మణ్యేశ్వస్వామి దేవస్థానంలో ఆదివారం మొక్కు తీర్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నామినేషన్ ముందు రోజు స్వామి వారిని దర్శించుకుని మొక్కుకున్నారు. అర్చకులు పాటిబండ్ల త్రినాథ్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు బూర్ల దంపతులకు స్వామి వారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ముద్దన నగరాజకుమారి, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, తెలుగురైతు కార్యదర్శి మోపర్తి చెంచయ్య, బండి నాగబాబు, రావి శివ రామకృష్ణయ్య, పెంట్యాల శ్రీధర్, పాటిబండ్ల మురళీ, పాటిబండ్ల రాంబాబు, చాగంటి సత్యహర్ష, ఆళ్ళ ఫణిబాబు, కాంద్రు ప్రసాద్, ఉమా, బండి కిరణ్, మాదినేని శౌరిబాబు, ఆముదాలపల్లి నరేంద్ర భీమినేని రవి పాల్గొన్నారు.

స్వామివారి సేవలో రామాంజనేయులు

గుంటూరు(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా గెలుపొంది న బూర్ల రామాంజనేయులు గుంటూరు 46వ డివిజన్లోని అన్నపూర్ణ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సతీసమేతంగా పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదంతోనే తాను గెలుపొందానన్నారు. తనను గెలిపించిన ప్రజలకు మంచి సేవలందిస్తానని అన్నారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ ఎన్.బాలాజి, సురేశ్, కోటి, గుడి ఈవో, సభ్యులు పాల్గొన్నారు.



ర్యాంకర్లకు నగదు పురస్కారాలు అందజేస్తున్న భాష్యం రామకృష్ణ

జేఈఈ అడ్వాన్స్‌లో
సత్తాచాటిన భాష్యం విద్యార్థులు

● నగదు పురస్కారాలు అందించిన చైర్మన్ భాష్యం రామకృష్ణ

గుంటూరు(విద్య), జూన్ 9: మెరుగైన విద్యాబోధన అందిస్తు దేశానికి ఉత్తమపౌరుల్ని అందించడమే లక్ష్యమని, తద్వారా గుంటూరు ఖ్యాతి జాతీయ స్థాయిలో నిలపడమే భాష్యం విద్యాసంస్థల లక్ష్యమని చైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదివారం గుంటూరులోని మెయిన్‌క్యాంపస్‌లో అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది పది, ఇంటర్, జేఈఈ మెయిన్స్, నీట్ ఇలా విడుదలైన అన్ని ఫలితాల్లో భాష్యం విద్యార్థులు మేటీగా నిలిచారని తెలిపారు. తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఎం.సాయియశ్వంత్ రెడ్డి ఓపెన్ కేటగిరిలో జాతీయ స్థాయిలో 50వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి 62వ ర్యాంకు సాధించారని తెలిపారు. రిజర్వేషన్ కేటగిరిలో ఎం.సాయియశ్వంత్‌రెడ్డి 5వ ర్యాంకు, పి.గౌతమి 19వ ర్యాంకు, కె.శ్రేయ 23వ ర్యాంకు, కె.జాహ్నవి వివేక్ 26వ ర్యాంకు, జి.జాన్ 36వ ర్యాంకు, ఎం.అర్జున్‌కుమార్ 37వ ర్యాంకు, కె.హర్షిత 43వ ర్యాంకు, కె.చైతన్య 52వ ర్యాంకు, పి.శ్యామ్ 61వ ర్యాంకు, డి.భరత్‌చంద్ర 86వ ర్యాంకులు సాధించారని వివరించారు. ఇంకా జాతీయ స్థాయిలో 100లోపు 12 ర్యాంకులు. 200లోపు 20, 500లోపు 51 , 1000లోపు 86, 2000లోపు 107, 5000లోపు 193 ర్యాంకులు సాధించి సత్తాచాటరని తెలిపారు విద్యార్థులను చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన ఎం.సాయియశ్వంత్‌రెడ్డి, ఎం.జిష్ణుసాయిలకు చేరో రూ. 5 లక్షలు నగదు పురస్కారాలు అందజేసి, వారి తల్లిదండ్రుల్ని సత్కరించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, భాష్యంఐఐటి జేఈఈ అకాడమికోఆర్డినేటర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

బ్రహ్మారెడ్డి గెలుపుతో మాచర్లకు మహర్దశ

● టీడీపీ సీనియర్ నేత యెనుముల

మాచర్లటౌన్, జూన్ 9: కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపుతో మాచర్లకు మహర్దశ పట్టనుందని టీడీపీ సీనియర్ నేత యెనుముల కేశవరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో ఆదివారం పట్టణంలోని నెహ్రూనగర్లో టీడీపీ, జనసేన ఆధ్వర్యాన సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కేశవరెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లల్లో పిన్నెల్లి కుటుంబీకుల ఏలుబడిలో మాచర్ల నియోజకవర్గంలో అరాచకాలు తప్ప అభివృద్ధి జాడ కనపడలేదన్నారు. కూటమి అధికారంలోకి రావడంతో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టనుందన్నారు. అనంతరం టీడీపీ నేతలు నాగరాజు, కండె పార్వతి, దుర్గా, బొమ్మిశెట్టి ప్రసాద్, గోపి, గొబ్బూరి శివ, సిద్ధయ్య, జనసేన నేతలు నక్షత్రపు ప్రసాద్, దేవరకొండ రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్కు సెంటర్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు యాగంటి మల్లికార్జునరావు, దుర్గారావు, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, బీజేపీ నేతలు క్రాంతికుమార్, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బొగ్గవరపు మస్తాదన్‌రావు, మారం రాముడు, జి శ్రీను, సురేష్, బచ్చు రామారావు పాల్గొన్నారు.



బ్రహ్మారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఇనుపరాజుపల్లి టీడీపీ నేతలు

బ్రహ్మారెడ్డికి నేతల శుభాకాంక్షలు

కారంపూడి : మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిని మండలంలోని ఇనుపరాజుపల్లికి చెందిన టీడీపీ నేతలు ఆదివారం బ్రహ్మారెడ్డిని కలుసుకొని శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోళ్ల సురేష్ యాదవ్‌ను బ్రహ్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఒప్పిచర్లలో ప్రత్యేక పూజలు.. కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని ఒప్పిచర్ల దేవాలయాల్లో ఆదివారం టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య ప్రత్యేక జరిపారు. 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

త్వరలో గురజాల ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం

పిడుగురాళ్ల, జూన్ 9: గురజాల నియోజకవర్గ ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం ఈ నెల 12వ తేదీ తర్వాత జరుగనుంది. టీడీపీ, జనసేన, బిజెపి సభ్యుల సమన్వయ కమిటీ సమావేశంలో ఈ ఎన్నికలలో గెలుపునకు పనిచేసిన ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలందరితో సమీక్ష నిర్వహించి వారందరికీ అభినందనలు తెలుపడంతో పాటు ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో నిర్ణయించేందుకు గురజాల నూతన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశంలో సభ్యులు నిర్ణయం మేరకు పదవుల కేటాయింపు జరుగుతుందే తప్ప ఏకపక్ష నిర్ణయాలు వుండే అవకాశం లేకుండా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తగు ప్రణాళికతో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా తనవంతు కృషి చేశారని, పదవుల కేటాయింపులో కృష్ణమూర్తి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటూ పార్టీకి ఐదేళ్లు కష్టపడి పనిచేసిన వారితోపాటు ఎన్నికలలో గెలుపును అందించిన వారిలో ప్రాధాన్యత క్రమంలో ఏయే పదవులు కేటాయించాలో ఈ సమావేశంలో నిర్ణయించడం జరుగనున్నట్లు సమాచారం. 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం పూర్తయిన వెంటనే గురజాల నియోజకవర్గ ఉమ్మడి సమావేశం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగనున్నది.



ఎప్పుడు మూతపడి ఉండే రెంటచింతల శాఖా గ్రంథాలయం

శాఖా గ్రంథాలయం తెరిస్తే ఒట్టు !

రెంటచింతల,జూన్ 9 : మేజర్ పంచాయతీ రెంటచింతల శాఖా గ్రంథాలయం ఎల్లప్పుడు మూత పడే ఉంటుంది. నెలల తరబడి తెరవకపోయినా ఎవరు పట్టించుకోలేదు.. విద్యాశాఖకు అనుబంధంగా వేసవి సెలవుల్లో చిన్నారులకు విజ్ఞాన శిబిరాలు నిర్వహించలేదు. ఇంత పెద్ద పంచాయతీలో గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకురాక పోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ పది పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికి వందలాది మందికి గ్రంథాలయం అంటే తెలియని దుస్థితి నెలకొంది. ప్రధాన రహదారి పక్కనుండే ఈ శాఖా గ్రంథాలయం ఎందుకు పనిచేయడం లేదని పట్టించుకున్న అధికారే లేరు. ఈ విషయంపై ఆదివారం పలువురు విద్యార్థులు కలెక్టరుని కలిసి వివరించినట్లు సమాచారం.



పిడుగురాళ్ల చెరువు భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..

● పట్టించుకోని అధికారులు

పిడుగురాళ్ల, జూన్ 9: పిడుగురాళ్ల చెరువు భూమిలో గత కొన్నేళ్లుగా ఆక్రమణల పర్వం కొనసాగుతూ కొందరు వేరే సర్వే నెంబర్లతో డాక్యుమెంట్లు సృష్టించుకొని రిజిస్ట్రేషన్ పొందటం, మరికొంత మంది నిర్మాణాలు కూడా చేయడంపై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై స్పందించినా స్థానిక అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. దీంతో పిడుగురాళ్ల చెరువు భూమిలో ఖాళీ స్థలాన్ని గత కొన్నిరోజులుగా ఇంకొందరు భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఆపే దిక్కే లేకుండా పోయారు. శుక్రవారం కూడా ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడం, స్థలాలను ఆక్రమించి చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయడం జరుగుతున్నా స్థానిక మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కావడంలేదు. అధికారుల నిర్లక్ష్యంతో మరికొన్ని అక్రమ నిర్మాణాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.



కూటమి నేతల సంబరాలు..

- చంద్రబాబు, పవన్‌కల్యాణ్, యరపతినేని బొమ్మలతో కేక్
- ఆలయాల్లో పూజలు, మొక్కుబడుల చెల్లింపు
- వివిధ ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీలు

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందటంతో కూటమి పార్టీల నేతలు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఫలితాలు వెలువడి వారంరోజులు కావొస్తున్నా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో రెట్టించిన ఉత్సాహంతో వేడుకలు నిర్వహిస్తున్నారు. గెలుపొందిన వారి అభిమాన నేతలను కలుసుకొని శుభాకాంక్షలు తెలపటం, సత్కరించడం, విజయోత్సవ కేక్‌లను కట్‌చేయటం, ఆలయాల్లో మొక్కులు చెల్లించుకోవటం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



తురకపాలెంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, యరపతినేని బొమ్మలతో ఏర్పాటు చేసిన 25 కేజీల భారీ కేక్‌ను కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

మాచవరం, జూన్ 9: సందర్భంగా మాచవరం మండలంలోని తురకపాలెం గ్రామంలో ఆదివారం భారీ కేక్ కటింగ్ చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రధాన వీధులలో డీజే సౌండ్, బాణాసంచా కాల్చుకుంటూ తమ గెలుపు ఆనందాన్ని వ్యక్తపరిచారు. సుమారు 25 కేజీల భారీ కేక్‌ను తయారు చేయించి దానిపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్, యరపతినేని శ్రీనివాసరావు ఫొటోలు వచ్చేలా ఏర్పాటుచేసి కట్‌చేసి పంచిపెట్టారు. తురకపాలెం గ్రామం టీడీపీకి మొదటి నుండి పెట్టింది పేరుగా పార్టీకి అండగా నిలుస్తుంది. దీంతో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 29,486 ఓట్ల మెజారిటీతో మున్నెన్నడూ లేనివిధంగా గెలుపొందడంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. మాజీ సర్పంచ్ మాబువలి, ఎంపిటిసి షేక్ చినసైదా, మండల తెలుగుయువత అధ్యక్షులు షేక్ హసన్‌వలి, సీనియర్ టీడీపీ నాయకులు షేక్ అల్లాభక్షు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ విజయోత్సవాలలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పిడుగురాళ్ల: రాష్ట్రంలో టీడీపీ కూటమి గెలుపుతో పాటు గురజాల నియోజకవర్గంలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులు ఆదివారం కోనంకి, చినఅగ్రహారం గ్రామాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు. చినఅగ్రహారం గ్రామంలో సుమారు 3 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు మేకల రాంబాబు నిర్వహించారు. కార్యక్రమంలో గండికోట వెంకటేశ్వర్లు, మేకల సాంబశివరావు, నందిపాటి శ్రీనివాసరెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: దాచేపల్లి,నారాయణపురం జంట పట్టణాల్లో ఆదివారం కూటమి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దాచేపల్లి మండల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు 7వ సారి పోటీచేసి గతంలో ఎన్నడూ లేనివిధంగా 29,486 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో భారీ ర్యాలీ నిర్వహించారు. గత 40 రోజులుగా ఎన్నికల కోడ్ అమలులో వుండటంతో సంబరాలకు దూరంగా వున్న కూటమి శ్రేణులు టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. నారాయణపురంలోని టీడీపీ కార్యాలయం నుంచి ఆర్అండ్‌బీ బంగ్లా, పాత బస్టాండ్, తంగెడ రోడ్డు, జమ్మిశెట్టి సెంటర్, కొట్ల బజారు, లైబ్రరీ సెంటర్‌లో భారీర్యాలీ నిర్వహించి దాచేపల్లి పట్టణాన్ని పసుపురంగులో ముంచారు. కులమతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. దాచేపల్లి సీఐ సురేంద్రబాబు ర్యాలీ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాజుపాలెం : సాధారణ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తిరుగులేని మెజార్టీతో విజయం సాధించటంతో రాజుపాలెం మండలంలో విజయోత్సవ ర్యాలీలు కొనసాగుతున్నాయి. మండలంలోని బలిజేపల్లి, ఆకులగణపవరం, రెడ్డిగూడెం తదితర గ్రామాలలో గత మూడురోజుల నుండి ర్యాలీలు చేసి సంబరాలు జరుపుకుంటున్నారు. ఉప్పలపాడు, ఆకులగణపవరం, రాజుపాలెం గ్రామాల నుండి పాదయాత్ర చేసుకుంటూ దేవరంపాడు గ్రామానికి తూర్పు దిక్కుగా ఉన్న కొండపై ఉన్న శ్రీనేతి వెంకన్న స్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకుంటున్నారు. మరికొన్ని గ్రామాలలో విజయోత్సవ ఆనందంలో అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



నారాయణపురంలో విజయోత్సవ ర్యాలీలో కూటమి నేతలు



కోనంకిలో టీడీపీ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

నరేంద్ర మోదీ పాలన అద్భుతం

దుర్గి, జూన్ 9: దేశ ప్రధాని నరేంద్రమోదీ పాలన అద్భుతమని, అందుకే దేశ ప్రజలు వరుసగా మూడుసార్లు పట్టంగట్టారని బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వరుసగా మూడో సారి దేశ ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల కేంద్రమైన దుర్గిలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండలంలోని ధర్మవరంలో జనసేన నేతలు నూరు శాతం విజయం సాధించిన సందర్భంగా భారీగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, జక్కా సీతారామయ్య, కటకం రామారావు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ఆలయానికి పోటెత్తిన భక్తులు

దుర్గి, జూన్ 9: అడిగొప్పులలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నిదానంపాటి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఎన్నికల సమయంలో ఆలయంలో మూసివేయడంతో ప్రస్తుతం సుదూర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

విగ్రహావిష్కరణ

సత్తెనపల్లి, జూన్ 9 : పట్టణంలోని 25వ వార్డులో మహా రాష్ట్ర వీధిలో ఆర్య క్షత్రియ, ఆర్య మరాఠ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్య క్షత్రియులు, సంఘ పెద్దలు, 25వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రవ్వవరం యువకుడికి

జేఈఈ అడ్వాన్స్‌లో 112వ ర్యాంకు

నూజెండ్ల, జూన్ 9: మండలంలోని రవ్వవరం గ్రామానికి చెందిన గొంగటి అదినేష్‌రెడ్డి జనరల్ ఈడబ్ల్యూఎస్ క్యాటగిరిలో 112వ ర్యాంకు సాధించాడు. గ్రామానికి చెందిన గొంగటి సీతారామిరెడ్డి కుమారుడైన అదినేష్‌రెడ్డి చిన్నతనం నుంచి విద్యలో ప్రతిభా పాటవాలు కనబరచటంలో ఉపాధ్యాయులు, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం ప్రోత్సహించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ విద్యాలయంలో ఇంటర్ పూర్తిచేసిన అదినేష్‌రెడ్డి ఫలితాలుతో పాటు ఐఐటీ కళాశాలల్లో చదివేందుకు సీటు సాధించటంపై ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆదివారం అభినందనలు తెలిపారు.

వ్యాపారుల జోలికి వెళ్లొద్దు

● ఎమ్మెల్యే యరపతినేని సూచన

పిడుగురాళ్ల, జూన్ 9: రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగాక కొందరు ఆకతాయిలు టీడీపీ ముసుగులో పార్టీకి చెడ్డపేరు వచ్చే విధంగా దుకాణాలు, మరికొన్ని వ్యాపార సంస్థల జోలికి వెళుతున్నారని, అలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని పోలీసు శాఖకు గురజాల నూతన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. గత రెండు రోజులుగా పల్నాడు ప్రాంతంలో కొందరు పార్టీల పేరు చెప్పి బార్ అండ్ రెస్టారెంట్లు, మరికొన్ని షాపుల వద్దకు వెళ్లి మూసివేతకు ప్రయత్నిస్తున్నారన్న విషయం యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి మూసివేయబడ్డ కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లు, మరికొన్ని దుకాణాలను వెంటనే తెరిపించడమే కాకుండా వ్యాపారుల్లో బయటి వారి జోక్యం లేకుండా చూడాలంటూ పిడుగురాళ్ల పోలీసులను యరపతినేని ఆదేశించారు.

ట్యాలీ కోర్సులో ఉచిత శిక్షణ

నకరికల్లు, జూన్ 9 : కంప్యూటర్ ట్యాలీ కోర్సులో ఉచితంగా శిక్షణను ఇస్తున్నట్టు యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ వీవీ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 44 సంవత్సరాల వయస్సు మధ్య గల వారు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధార్ కార్డు కాపీ, నాలుగు పాస్ పోర్టు సైజు ఫోటోలు, 10వ తరగతి పాసు లేదా ఫెయిల్ మార్కుల జాబితా తీసుకొని గుంటూరు కొత్తపేటలోని ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, 14-1-14, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నందు సంప్రదించాలని, ఈనెల 21వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభ మవుతుందని, 30 రోజుల పాటు హాస్టల్, భోజన వసతి ఉచితంగా ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949930155, 8125397953, 9700687696 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులు

గ్రామ దేవతలకు బోనాలు

మండల కేంద్రమైన మాచవరంలో ఆదివారం గ్రామంలో వున్న గ్రామదేవతలకు బోనాలు వైభవంగా సమర్పించారు. గ్రామదేవతల దేవాలయాలు, బొడ్రాయి ప్రతిష్ఠింపజేసి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి మెలిసి వారి వారి గ్రామదేవతలకు బోనాలు చెల్లించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అదేవిధంగా బస్టాండ్ సెంటర్‌లో వున్న బొడ్రాయికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి తమమొక్కుబడులు తీర్చుకున్నారు. కులాలకు, మతాలకు అతీతంగా గ్రామస్థులందరూ కలిసిమెలిసి బోనాల జాతర చేసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది.

ఇది మాగాణి కాదు.. రహదారే ..

రెంటచింతల, జూన్ 9 : మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అందులో జెట్టిపాలెం నుంచి సత్రశాల పుణ్యక్షేత్రానికి వెళ్లే దారి దారుణంగా ఉంది. రహదారి మీద వర్షపు నీరు నిలువ వుండి మాగాణిని తలపించేలా ఉంది. వాహనదారుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు.. రోడ్డు పక్కన నడుచుకుంటే వెళ్లే వారిపై బురద నీటి చిందులు పడి ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడే ప్రముఖ శైవక్షేత్రం సత్రశాల ఉండడం వలన ఆలయానికి వెళ్లే భక్తులు, పొలాలకు వెళ్లే అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు.పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి రోజు వందలాది లారీలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



జెట్టిపాలెం సత్రశాల వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి



ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను గుర్రపు భగ్గీలో గ్రామానికి తీసుకు వస్తున్న టీడీపీ నేతలు

గుర్రపు భగ్గీపై భాష్యం ప్రవీణ్..

● కోనూరు గ్రామ వీధుల్లో ఊరేగించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు

అచ్చంపేట, జూన్ 9: మండలంలోని కోనూరు గ్రామంలో ఆదివారం పెదకూర పాడు నూతన శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్‌ను టీడీపీ నాయకులు గుర్రపు భగ్గీలో ఊరేగించారు. ఎన్నికల విజయానంతరం మొట్ట మొదటిసారిగా కోనూరు గ్రామానికి విచ్చేసిన భాష్యం ప్రవీణ్‌కు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకారు. అనంతరం గ్రామంలోని ఓ వివాహ వేడుకలో ప్రవీణ్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే గ్రామంలోని టీడీపీ సీనియర్ నేత గోళ్ళమూడి అచ్యుత రామారావును పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ళూరి లక్ష్మీనారాయణ, గోళ్ళమూడి పూర్ణచందు, ఆవుల గురునాథం, వనిగండ్ల కోటయ్య, ఎస్కే కాసుల, సందెపోగు సామేలు, యడ్లపల్లి బుచ్చిబాబు, తిరువాయిపాటి ఆంజనేయులు, బాష్యం ప్రసాదు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామోజీరావు అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబునాయుడితో మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

రామోజీరావు ఖ్యాతి అజరామరం

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 9: సూర్య చంద్రులు ఉన్నంత వరకు రామోజీరావు ఖ్యాతి అజరామరంగా నిలిచి ఉంటుందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. చేసే ప్రతి పనిలో ప్రజా ప్రయోజనాలను ఎలా నెరవేర్చవచ్చో చెప్పటానికి ఆయన జీవితమే తార్కాణమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన ఈనాడు గ్రూపు సంస్థల అధిపతి రామోజీరావు అంతిమ సంస్కారాల్లో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలతో కలసి ప్రత్తిపాటి హాజరయ్యారు. సహచరులందరితో కలసి రామోజీరావు స్మృతి వనం వద్ద అక్షర యోధునికి కడసారి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల పాటు తెలుగు జాతి, తెలుగు భాష కోసం ఆయన చేసిన తరతరాలకు ఆయన్ను ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపి ఉంచుతుందన్నారు. ఒక్కడిగా మొదలై ఎన్నో వేలమందికి ఉపాధి కల్పించి కోట్లాది మందికి స్ఫూర్తిదాయకంగా రామోజీ స్థాయి ఎప్పటికీ ప్రత్యేకం పదిలమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఆయన చూపిన బాటలోనే రామోజీ గ్రూపు సంస్థలన్నీ కలకాలం వర్థిల్లాలని, ఉద్యోగులకు వీలునామా రాసిన వినూత్న దార్శనికునిగా ఆయన ప్రత్యేక చరిత్ర లిఖించారన్నారు. ఆయన మరణ వార్త విని అసంఖ్యాకంగా తరలి వచ్చిన అభిమాన గణం రామోజీరావుకు ప్రజల గుండెల్లో ఉన్న ఆదరణ, నమ్మకానికి నిదర్శనమని, అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవటం ఎప్పటికీ పూడ్చుకోలేని లోటన్నారు. ఇలాంటి కారణజన్ములు యుగానికి ఒక్కరో, ఇద్దరో ఉంటారని, అలాంటి మహనీయుడి ఆశయాలు సాధించటమే ఆయనకు మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని ప్రత్తిపాటి అన్నారు.

రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటు

చిలకలూరిపేట, జూన్ 9: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు జాతి ప్రజలకు తీరని లోటు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా ఆదివారం పేర్కొన్నారు. ఈనాడును ప్రారంభించినప్పటి నుంచి ప్రజలకు జరిగే అన్యాయాలపై అక్షరయుద్ధం చేసిన రామోజీరావు కృషి మ రువలేనిదని ఆయన పేర్కొన్నారు. రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు.

మిట్టపాలెంలో.. కాగా చిలకలూరిపేట మండలం మిట్టపాలెం గ్రామంలో గ్రామస్థులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీరావు సేవలను తెలుగు జాతి ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.



చిన్నారి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

చిన్నారుల మృతి ఆ కుటుంబాలకు తీరని లోటు

పెదకూరపాడు, జూన్9: వాగులో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందటం ఆ కుటుంబాలకు తీరని లోటని మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, యువనేత మేదరమెట్ల సౌమిత్ చౌదరి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన కుక్కమళ్ళ ప్రసంగి, సారెకుక్క ఈశ్వర్‌లు గేదెల వద్దకు వెళ్ళి ప్రమాద వశాత్తు ఈతకు వెళ్ళి మృతి చెందారు. వీరి మృత దేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి బాష్యం ఆంజనేయులు, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, మేదరమెట్ల సౌమిత్ చౌదరి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటు

నకరికల్లు, జూన్ 9 : అన్ని గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు నకరికల్లు ఎస్ఐ కే.నాగేంద్రరావు తెలిపారు. ఆదివారం మండలంలోని గుండ్లపల్లి, నరసింగపాడు గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటుకు గ్రామ ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ తొలగి పోవటంతో అన్ని విగ్రహాలకు ముసుగులు తొలగించారు. గ్రామాల్లో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల వద్ద, రాజకీయ నేతల విగ్రహాల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్టు ఎస్ఐ నాగేంద్రరరావు తెలిపారు. శాంతి కమిటీల ఏర్పాటుతో గ్రామాల్లో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కమిటీలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్ఐ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు సభ్యులుగా ఉంటారన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఎస్ఐ నాగేంద్రరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కొద్దిమంది సచివాలయ ఉద్యోగులు మినహా ఎంపీడీవో, సచివాలయ ఉద్యోగులు హాజరుకాలేదు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



పాతూరు శివాలయంలో పూజల్లో పాల్గొన్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాగసరపు సుబ్బరాయగుప్త, తదితరులు

పాతూరు శివాలయంలో అరవిందబాబు పూజలు

నరసరావుపేట టౌన్, జూన్ 9: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజయం సాధించిన సందర్భంగా పాతూరు శివాలయంలో ఆదివారం 111 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్లతో పూజలు చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మాజేటి వెంకటేష్, అయినవోలు సాంబశివరావు, నాగవరపు ప్రసాద్, కోట వెంకటేశ్వర్లు, వనమా శివ, అల్లంశెట్టి మోహనరావు, చేబ్రోలు రామారావు, గట్టుపల్లి సత్యనారాయణ, రెడ్డి లక్ష్మీనారాయణ, చలువాది బ్రహ్మయ్య, పచ్చిపులుసు సతీష్, సత్యం, అవధనం నాగేశ్వరరావు, డాక్టర్ నెల్లూరి రమేష్, డాక్టర్ రామ్‌ప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టిన కారు

● ఇద్దరికి తీవ్రగాయాలు.. గుంటూరులో చికిత్స

వినుకొండ టౌన్, జూన్ 9: ఆగి ఉన్న ఆటోని ప్రమాదవశాత్తు కారు ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని నిర్మలా పాఠశాల వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలను ప్రకారం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైలడుగు హరిబాబు నిర్మల పాఠశాల వద్ద ఆటోను ఆపి ప్రయాణికులకోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో వినుకొండ వైపు వస్తున్న కారు, ఆటోను వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో, ఆటో పక్కనే ఉన్న హరిబాబుపై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే సమయంలో వినుకొండ వెళ్ళేందుకని ఆటోలో కూర్చొని ఉన్న మరో వ్యక్తి కొత్త కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలైయ్యాయి. వినుకొండలో ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరిని గుంటూరుకు తరలించినట్లు తెలిపారు. హరిబాబు పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, జరిగిన సంఘటనపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



శనీశ్వరస్వామి స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శనీశ్చరస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

వినుకొండ, జూన్ 9: తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా నిర్మించిన లక్ష్మీ సమేత శనీశ్వరస్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సం సందర్భంగా ఆదివారం భక్తులు ఘనంగా పూజాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వారికి గడిచిన రెండు రోజులతో పాటు, చివరి రోజు ఆదివారం వేకువజాము నుంచి గణపతి పూజ, నవగ్రహల మండపారాధన పూజా కార్యక్రమాలతో పాటు, 190సార్లు నవగ్రహ హోమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందని తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నరసరావుపేట విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్‌లో 100వ ర్యాంకు



నాగభూషణ్

నరసరావుపేట టౌన్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో నరసరావుపేటకు చెందిన విద్యార్థి టీ నాగభూషణ్ 100వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా పలువురు నాగభూషణ్‌ను అభినందించారు.

కార్యకర్తకు అరవిందబాబు పరామర్శ



లింగా వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

రొంపిచర్ల, జూన్ 9: మండలంలోని కర్లకుంట గ్రామానికి చెందిన లింగా వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదానికి గురై గాయపడ్డాడు. కాగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు గ్రామానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఆయన ఎనలేని సేవ చేశారని కొనియాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కోటప్పకొండకు తెలుగు మహిళల పాదయాత్ర



కోటప్పకొండకు పాదయాత్ర చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నరసరావుపేట రూరల్, జూన్ 9: రాష్ట్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడం, నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు భారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో నరసరావుపేట పట్టణం, యలమంద గ్రామాలకు చెందిన టిడిపి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆదివారం కోటప్పకొండకు పాదయాత్ర చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. నరసరావుపేట పట్టణంలో ప్రారంభమైన పాదయాత్రలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. పాదయాత్ర నరసరావుపేట పట్టణం నుండి మల్లమ్మసెంటరు, బస్టాండు, కోటప్పకొండ రోడ్డు నుండి యలమందల, గురవాయపాలెం, మీదుగా కోటప్పకొండకు చేరుకుంది. కొటప్పకొండలో త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సుదా రాజేశ్వరి, ఓగూరి కోటయ్య, ఓగూరి పద్మ, రాష్ట్ర టిడిపి నాయకులు కడియాల వెంకటేశ్వర్లు, నల్లపాటి రాము, కడియాల రమేష్, కనుమూరి లక్ష్మీ, టీచర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నాదెండ్ల, జూన్ 9: మండలంలోని గణపవరం గ్రామంలో గల సీతాలాంబాదేవి (బొడ్డురాయి) వద్ద ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలో టీడీపీ అఖండ విజయం సాధించటంతో పాటు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అత్యధిక మెజార్టీతో గెలవటాన్ని పురస్కరించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెంటాల శేషయ్య, షేక్ హుస్సేన్, కే సాంబశివరావు, వీ సురేష్, డీ కిషోర్, పెనుమల నాగేశ్వరరావు, కే వెంకటనరసరాజు, రాయపాటి కోటయ్య, హరనాథబాబు, అనంతయ్య, నాగభూషణం, లీలా కృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోయపాలెంలో...

బోయపాలెం (యడ్లపాడు), జూన్ 9: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోపాటు, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు అత్యధిక మెజారిటీ గెలుపొందిన సందర్భంగా టీడీపీ నాయకులు ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని బోయపాలెంలోని పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పొంగలిని నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు అమ్మవారికి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలతో కలసి వచ్చి మొక్కు చెల్లించుకున్నానన్నారు. పూజలలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఖాజామహ్మద్, బద్దుల చిన్న వీరయ్య, బద్దుల బ్రహ్మయ్య, బద్దుల రామారావు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ఈపూరు మండలంలో...

ఈపూరు, జూన్ 9: మండలంలోని కొచ్చెర్ల, ఈపూరు గ్రామాలలో అంకాళమ్మ తల్లికి టీడీపీ నాయకులు మొక్కుబడులు తీర్చుకున్నారు. వినుకొండ ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు విజయం సాధించినందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.



గణపవరంలో సీతాలాంబరి వద్ద పూజలు చేస్తున్న నాయకులు

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో సీతారామలక్ష్మణులు

మతుకుమల్లి (శావల్యాపురం) జూన్ 9: శ్రీరాముని జన్మనక్షత్రమైన పునరుసు నక్షత్రం ఆదివారం రావడంతో మండలంలోని మతుకుమల్లిలోని తూర్పుబజారులోని కోదండరామాలయంలో సీతారామలక్ష్మణులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లకు పాలాభిషేకాలను నిర్వహించి నూతన వస్త్రాలు, పూలమాలలతో అందంగా అలంకరించారు. ఆలయ పూజారి పాపరాజు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివార్లకు అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం రామాలయంలో భక్తులు భజనా కార్యక్రమాలను నిర్వహించారు.



నిరు పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ పెద్దలు

నిత్యావసరాలు పంపిణీ

వినుకొండ, జూన్ 9: ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ కుటుంబాకులు బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యలో ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణ సంఘం నాయకులు మాధవరావు మాట్లాడుతూ ఎరికైనా ధర్మం చేయాలంటే వస్తు రూపేణా మాత్రమే ధర్మం చేయాలని, నగదు రూపేణా చేయవద్దని కోరారు. కార్యకర్మంలో శాస్త్రి, భద్రయ్య, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.



వినుకొండలో సంబరాలు చేస్తున్న బీజేపీ శ్రేణులు

ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారంపై సంబరాలు

వినుకొండ, జూన్ 9: భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడో సారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వినుకొండ పట్టణంలో బీజేపీ, జనసేన, టీడీపీ శ్రేణులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. పల్నాడు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని పట్టణంలో బాణసంచాను కాల్చి ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వినుకొండ బీజేపీ కన్వీనర్ యార్లగడ్డ లెనిన్, ఎర్రగొండపాలెం బీజేపీ ఇన్‌చార్జి ఎనుముల నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు అనిల్ అప్పలరాజు. దేవతి చిన్న నరసింహారావు, నారిశెట్టి మహేష్, వినుకొండ జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, వేదాల వెంకటేష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్‌ఖాన్, చంద్రబోస్, షేక్ బాల, 30వ వార్డు అధ్యక్షులు ఒత్తుల శ్రీనివాసరావు, 29వ వార్డు అధ్యక్షుడు ప్రసాద్, మేడం అశోక్ పాల్గొన్నారు.

త్వరలో గురజాల ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం

పిడుగురాళ్ల, జూన్ 9: గురజాల నియోజకవర్గ ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం ఈ నెల 12వ తేదీ తర్వాత జరుగనుంది. టీడీపీ, జనసేన, బిజెపి సభ్యుల సమన్వయ కమిటీ సమావేశంలో ఈ ఎన్నికలలో గెలుపునకు పనిచేసిన ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలందరితో సమీక్ష నిర్వహించి వారందరికీ అభినందనలు తెలుపడంతో పాటు ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో నిర్ణయించేందుకు గురజాల నూతన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశంలో సభ్యులు నిర్ణయం మేరకు పదవుల కేటాయింపు జరుగుతుందే తప్ప ఏకపక్ష నిర్ణయాలు వుండే అవకాశం లేకుండా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తగు ప్రణాళికతో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా తన వంతు కృషి చేశారని, పదవుల కేటాయింపులో కృష్ణమూర్తి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

పాము కాటుకు యువకుడు మృతి



వంశీ నాయక్ (ఫైల్ ఫొటో)

బొల్లాపల్లి, జూన్ 9: మండలంలోని హనుమాపురం తండాకు చెందిన మేరాజోత్ వంశీ నాయక్ (17) పాము కాటుకు మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వంశీ నాయక్ గొర్రెలు కాయటానికి వెళ్ళగా పాము కరిచినట్టు తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సహచరులు చేరవేశాడు. తల్లిదండ్రులు వెంటనే వెళ్ళి అతన్ని ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యంలోనే చనిపోయాడు. మృతుడు వంశీకి ఒక తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. ఈ సంఘటనతో తల్లిదండ్రులు తీవ్రంగా విలపించారు.





పిడుగురాళ్ల చెరువు భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..

● పట్టించుకోని అధికారులు

పిడుగురాళ్ల, జూన్ 9: పిడుగురాళ్ల చెరువు భూమిలో గత కొన్నేళ్లుగా ఆక్రమణల పర్వం కొనసాగుతూ కొందరు వేరే సర్వే నెంబర్లతో డాక్యుమెంట్లు సృష్టించుకొని రిజిస్ట్రేషన్ పొందటం, మరికొంత మంది నిర్మాణాలు కూడా చేయడంపై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై స్పందించినా స్థానిక అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. దీంతో పిడుగురాళ్ల చెరువు భూమిలో ఖాళీ స్థలాన్ని గత కొన్నిరోజులుగా ఇంకొందరు భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఆపే దిక్కేలేకుండా పోయారు. శుక్రవారం కూడా ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడం, స్థలాలను ఆక్రమించి చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయడం జరుగుతున్నా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కావడంలేదు. అధికారుల నిర్లక్ష్యంతో మరికొన్ని అక్రమ నిర్మాణాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటు

నకరికల్లు, జూన్ 9 : అన్ని గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటుకు అవసర మైన చర్యలు తీసుకుంటున్నట్టు నకరికల్లు ఎస్ఐ కే.నాగేంద్రరావు తెలిపారు. ఆదివారం మండలంలోని గుండ్లపల్లి, నరసింగపాడు గ్రామాల్లో శాంతి కమిటీల ఏర్పాటుకు గ్రామ ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ తొలగి పోవటంతో అన్ని విగ్రహాలకు ముసుగులు తొలగించారు. గ్రామాల్లో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల వద్ద, రాజకీయ నేతల విగ్రహాల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్టు ఎస్ఐ నాగేంద్రరరావు తెలిపారు. శాంతి కమిటీల ఏర్పాటుతో గ్రామాల్లో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కమిటీలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్ఐ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు సభ్యులుగా ఉంటారన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఎస్ఐ నాగేంద్రరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కొద్దిమంది సచివాలయ ఉద్యోగులు మినహా ఎంపీడీవో, సచివాలయ ఉద్యోగులు హాజరుకాలేదు.



అంగలూరులో శ్రీలక్ష్మీ అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా అమ్మవారి తిరునాళ్ల

ఈపూరు, జూన్ 9: మండలంలోని అంగలూరు గ్రామంలో నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తిరునాళ్ళ సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పొంగించి మొక్కుబడులు తీర్చుకున్నారు.



రామోజీరావు అంతిమ సంస్కారాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

రామోజీరావు ఖ్యాతి అజరామరం

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 9: సూర్య చంద్రులు ఉన్నంత వరకు రామోజీరావు ఖ్యాతి అజరామరంగా నిలిచి ఉంటుందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. చేసే ప్రతి పనిలో ప్రజా ప్రయోజనాలను ఎలా నెరవేర్చవచ్చో చెప్పటానికి ఆయన జీవితమే తార్కాణమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన ఈనాడు గ్రూపు సంస్థల అధిపతి రామోజీరావు అంతిమ సంస్కారాల్లో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలతో కలసి ప్రత్తిపాటి హాజరయ్యారు. సహచరులందరితో కలసి రామోజీరావు స్మృతి వనం వద్ద అక్షరయోధునికి కడసారి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల పాటు తెలుగు జాతి, తెలుగు భాష కోసం ఆయన చేసిన తరతరాలకు అయన్ను ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపి ఉంచుతుందన్నారు. ఒక్కడిగా మొదలై ఎన్నో వేలమందికి ఉపాధి కల్పించి కోట్లాది మందికి స్ఫూర్తిదాయకంగా రామోజీ స్థాయి ఎప్పటికీ ప్రత్యేకం పదిలమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఆయన చూపిన బాటలోనే రామోజీ గ్రూపు సంస్థలన్నీ కలకాలం వర్ధిల్లాలని, ఉద్యోగులకు వీలునామా రాసిన వినూత్న దార్శనికునిగా ఆయన ప్రత్యేక చరిత్ర లిఖించారన్నారు. ఆయన మరణ వార్త విని అసంఖ్యాకంగా తరలి వచ్చిన అభిమాన గణం రామోజీరావుకు ప్రజల గుండెల్లో ఉన్న ఆదరణ, నమ్మకానికి నిదర్శనమని, అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవటం ఎప్పటికీ పూడ్చుకోలేని లోటన్నారు. ఇలాంటి కారణజన్ములు యుగానికి ఒక్కరో, ఇద్దరో ఉంటారని, అలాంటి మహనీయుడి ఆశయాలు సాధించటమే ఆయనకు మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని ప్రత్తిపాటి అన్నారు.

రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని లోటు

చిలకలూరిపేట, జూన్ 9: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు జాతి ప్రజలకు తీరని లోటు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా ఆదివారం పేర్కొన్నారు. ఈనాడును ప్రారంభించినప్పటి నుంచి ప్రజలకు జరిగే అన్యాయాలపై అక్షరయుద్ధం చేసిన రామోజీరావు కృషి మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు.

మిట్టపాలెంలో....

కాగా చిలకలూరిపేట మండలం మిట్టపాలెం గ్రామంలో గ్రామస్థులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామోజీరావు సేవలను తెలుగు జాతి ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.

రవ్వవరం యువకుడికి జేఈఈ అడ్వాన్స్‌లో 112వ ర్యాంకు



అదినేష్‌రెడ్డి

నూజెండ్ల, జూన్ 9: మండలంలోని రవ్వవరం గ్రామానికి చెందిన గొంగటి అదినేష్‌రెడ్డి జనరల్ ఈడబ్ల్యూఎస్ క్యాటగిరిలో 112వ ర్యాంకు సాధించాడు. గ్రామానికి చెందిన గొంగటి సీతారామిరెడ్డి కుమారుడైన అదినేష్‌రెడ్డి చిన్నతనం నుంచి విద్యలో ప్రతిభా పాఠవాలు కనబరచటంతో ఉపాధ్యాయులు, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం ప్రత్యేకంగా ప్రోత్సహించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ విద్యాలయంలో ఇంటర్ పూర్తిచేసిన అదినేష్‌రెడ్డికి ఉత్తమమైన ఫలితాలతో పాటు ఐఐటీ కళాశాలల్లో చదివేందుకు సీటు సాధించటంపై ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆదివారం అభినందనలు తెలిపారు.



సమావేశమైన 1967-68 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

యడ్లపాడు, జూన్ 9: మండల కేంద్రమైన యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలకు చెందని 1967-68 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఐదున్నర దశాబ్దాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపకం చేసుకుంటూ వారు తమ ఉన్నతికి ఎలా దోహదపడ్డారో గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల వారి వారసులను పిలిచి సత్కరించారు. అంతేగాకుండా పాఠశాలలో పనిచేసి రిటైరై స్థానికంగా నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు కనకవల్లి, వినతిలను శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పోపూరి సుబ్బారావు మాట్లాడుతూ ఆనాడు ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్య నందించేవారన్నారు. అలాగే తామంతా గురువుల పట్ల ఎంతో భక్తిభావం కలిగి ఉండేవారమన్నారు. ముత్తవరపు రామారావు మాట్లాడుతూ పాఠశాల ఎలా నిర్మించింది, అందుకు గ్రామానికి చెందిన 26మంది దాతలు ఎలా సహకారం అందించిందీ గుర్తుచేశారు. అలాగే పాఠశాల ప్రాంగణం పరిరక్షణకు తాముచేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముత్తవరపు సుబ్బారావు, బత్తుల ఆంజనేయులు, నాదెండ్ల శ్యాంసుందరరావు, కాంద్రు పుల్లయ్య, పోపూరి శేషగిరిరావు, పావులూరి ఆంజనేయులు, పుల్లగూర ఏలియ, దాసు, శారద, ఏసుదయమ్మ, జి కృష్ణమూర్తి, ఎన్ రాజేంద్రప్రసాద్, గార్లపాటి కృష్ణమూర్తి, శొంఠినేని రామచంద్రయ్య మాజీ ఎంపీపీ రాజారావు, గ్రామపెద్దలు జరుగుల శంకరం, యడ్లపాడు అభివృద్ధికమిటీ సభ్యులు కేతా రాంబ్రహ్మం, ఆరె వంశీ తదితరులు పాల్గొన్నారు.



తెనాలి ఎమ్మెల్యేగా గెలిచిన నాదెండ్ల మనోహర్‌ను కలిసి అభినందనలు తెలియచేస్తున్న కొంజేటి నాగశ్రీను రాయల్, గాదె వెంకటేశ్వరరావు

నాదెండ్ల మనోహర్‌కు అభినందనలు

వినుకొండటౌన్, జూన్ 9: జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి కొంజేటి నాగశ్రీను రాయల్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుతో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి, దుశాలువాలతో సన్మానించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినుకొండలో తెలుగు దేశం పార్టీ గెలుపునకు కష్టపడి పనిచేసి చేసిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అనంతరం శ్రీనివాసరావును అభినందించారు. మనోహర్‌ను కలిసిన వారిలో కామిశెట్టి కిషోర్, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి నక్కా రమణారావు, అడపాల అనీల్, పారెళ్ళ అభిమన్యు గండికోట మణికంఠ, పోల్‌రాజ్, సిద్ధి అనిల్, నాగరాజు, రమేష్, పాటు పవన్ కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.